# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 338 పేజీలు - 6 సోమవారం 28 అక్టోబర్ 2024


## 31న తిరుమలలో వీఐపీ దర్శనాలు రద్దు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** తిరుమలలో అక్టోబరు 31న వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. దీపావళి ఆస్థానం నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని ఆ రోజున టీటీడీ నిర్ణయించింది.ఈ నేపథ్యంలో, దీపావళి రోజున సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలను అనుమతించరు. అయితే ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయింపు ఉంటుంది. దీనిపై టీటీడీ స్పందిస్తూ, అక్టోబరు 30న సిఫారసు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసింది.

## మూసీ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** మూసీ నది పై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి కీలక ప్రకటన చేశారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన సదర్ ఉత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.యాదవులకు రాజకీయంగా మరిన్నీ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. యాదవులు ధర్మం వైపు నిలబడుతారని పేర్కొన్నారు. ధర్మం వైపు నిలబడిన ఎవ్వరూ అన్యాయానికి గురికారు అని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి పై యాదవుల పాత్ర కీలకమైనదని పేర్కొ న్నారు. అంతేకాదు.. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని పేర్కొన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాలని.. నిర్ణయించాం. మూసీ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మరోసారి కీలక ప్రకటన చేశారు. మూసీ నదిలో నరకాన్ని అనుభవిస్తున్న ప్రతీ పేద వాడి జీవితంలో వెలుగులు నింపుతామని సీఎం రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు.

## రాజకీయంగా ఎదుర్కోలేకే మా బంధువులపై కేసులు: కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** రాజకీయంగా ఎదుర్కోలేకే తమ బంధువులపై కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. కుట్రలతో తమ గొంతు నొక్కలేరన్నారు.జన్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "మూసీ కుంభకోణం, వందరోజుల్లో అమలు చేస్తామన్న హామీలు, బావమరిదికి ఇచ్చిన కాంట్రాక్టు వ్యవహారంతో పాటు అనేక స్కామ్‌లను భారాస బయటపెడుతోంది. మా ప్రశ్నలకు రాజకీయంగా సమాధానం చెప్పలేక కుట్రలకు తెరలేపారు. మా ధైర్యాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేక.. మా కుటుంబ సభ్యులు, బంధువులపై కేసులు బనాయిస్తున్నారు. కుట్రలు చేసి మా గొంతునొక్కాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇదంతా చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో అడుగుపెట్టిన రోజే చావుకు తెగించి వచ్చాం.ఇలాంటి కేసులకు భయపడే ప్రసకే లేదు. దాదాపు 22 గంటలుగా మా బంధువుల ఇళ్లలో ప్రహసనంలా సోదాల కార్యక్రమం కొనసాగిస్తున్నారు. నా బావమరిది రాజ్ పాకాల ఉంటున్న సొంత ఇంట్లో దీపావళి పండుగ సందర్భంగా దావత్ చేసుకోవడం తప్పా? గృహ ప్రవేశం సందర్భంగా బంధువులను పిలిచి దావత్ ఇచ్చారు. కొందరు రేవ్‌పార్టీ అని ఇష్టమొచ్చి మాట్లాడుతున్నారు. అసలు రేవ్ పార్టీ అంటే అర్థం తెలుసా? వృద్ధులు, చిన్న పిల్లలతో సహా కుటుంబం మొత్తం బంధుమిత్రులతో కలిసి ఉంటే దాన్ని రేవ్ పార్టీ అని ప్రచారం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. పార్టీలో అసలు డ్రగ్స్ దొరకలేదు. ఆ వ్యక్తి ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకున్నాడో తెలియదు. చేతనైతే రాజకీయంగా తలపడండి.. ఇచ్చిన హామీలపై దృష్టి సారించండి" అని కేటీఆర్ అన్నారు.

## అబిడ్స్‌లో బాణసంచా దుకాణంలో భారీ అగ్నిప్రమాదం



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** అబిడ్స్ పరిధిలోని బొగ్గులకుంటలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఓ బాణసంచా దుకాణంలో అగ్నిప్రమాదం జరగడంతో భారీగా మంటలు చెలరేగాయి. మంటలు పక్కనున్న హోటల్‌కు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు మూడు ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పటానికి ప్రయత్నిస్తున్నాయి. మంటలు అంటుకుని ఇప్పటికే పదికి పైగా వాహనాలు దగ్ధమయ్యాయి. దేవాదాయశాఖ కార్యాలయానికి సమీపంలోనే ఈ అగ్నిప్రమాదం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం.

## బస్సు యజమానులుగా డ్వాక్రా మహిళలు: భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.వడ్డీలేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. వాళ్లకు రూ. 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు."ఆర్టీసీలో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నాం. మరికొద్ది రోజుల్లో డ్వాక్రా మహిళలు బస్సు యజమానులుగా మారతారు. వాళ్లకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయిస్తాం. ఆ వాహనాలను ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తాం. మహిళల భాగస్వామ్యంతో ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. వడ్డీ లేని రుణాల పంపిణీని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి" అని భట్టి విక్రమార్క తెలిపారు.

## భాజపా ప్రభుత్వం వస్తేనే బెంగాల్లో అక్రమ వలసలు ఆగుతాయి: అమిత్ షా



**తొలి అక్షరం/కోల్‌కతా:అక్టోబర్ 27 :** పశ్చిమ బెంగాల్‌లో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే తమ ముందున్న పెద్ద టార్గెట్ అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.కోల్‌కతాలో పర్యటన సందర్భంగా భాజపా శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. వీటిని తక్షణమే ఆపాలన్నారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు, అవినీతి ఆగాలంటే 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. బెంగాల్‌లో మహిళలకు భద్రత లేదని చెప్పడానికి సందేశ్ ఖాలీ హింస, ఆర్‌జీ కర్ ఆస్పత్రి ఉదంతాలే నిదర్శనమని చెప్పారు.బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు అక్రమ వలసలు పెరగడం వల్ల దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళన వ్యక్తంచేశారు.అక్రమ చొరబాట్లను ఆపినప్పుడే పశ్చిమ బెంగాల్‌లో శాంతి నెలకొంటుందన్నారు."అక్రమ వలసలు ఇండో-బంగ్లాదేశ్ శాంతికి హాని కలిగిస్తాయి. వీటిని పూర్తిగా నివారించాలంటే బెంగాల్ ప్రజలు 2026 ఎన్నికల్లో భాజపాను గెలిపించాలి. మా ప్రభుత్వం మాత్రమే అక్రమ వలసలను నివారించి, రాష్ట్రంలో శాంతి భద్రతలను నెలకొల్పగలదు" అని తెలిపారు.బెంగాల్లో శాంతిని నెలకొల్పేందుకు ల్యాండ్ పోర్ట్‌లు ముఖ్యమని షా పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య కనెక్టివిటీని, సత్సంబంధాలను మెరుగుపరచడంలో ఈ పోర్ట్‌లు కీలక పాత్ర పోషిస్తూ వాణిజ్య సంబంధాలను మెరుగుపరుస్తాయని అన్నారు. బెంగాల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను మమతా బెనర్జీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంటుందని దుయ్యబట్టారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ.56,000 కోట్ల నిధులను రాష్ట్రానికి ఇచ్చిందని వెల్లడించారు.పశ్చిమ బెంగాల్‌లోని భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని పెట్రాపోల్ ల్యాండ్ పోర్ట్‌లో కొత్త ప్యాసింజర్ టెర్మినల్ భవనం, కార్గో గేట్‌ను కేంద్రమంత్రి ప్రారంభించారు. పెట్రాపోల్ ల్యాండ్ పోర్ట్ వద్ద టెర్మినల్ భవన నిర్మాణానికి సుమారు రూ.500 కోట్లు వెచ్చించారు.

## కులగణనపై ప్రణాళిక శాఖ ఫార్మెట్ సిద్ధం

**● 7 పేజీలు.. 54 ప్రశ్నలు..!? ● ఆధార్ సహా కుటుంబ సభ్యులు వివరాలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణన కోసం ప్రణాళిక శాఖ ప్రత్యేక ఫార్మాట్ తయారు చేసింది. మొత్తం 7 పేజీలలో 54 ప్రశ్నలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించేలా దీనిని రూపొందించింది. వ్యక్తిగత వివరాలే కాకుండా ఆస్తులు, రిజర్వేషన్లతో పొందిన ప్రయోజనాలు వంటి ఇతర వివరాలను కూడా సేకరించే విధంగా సిద్ధం చేసినట్టు తెలిసింది. ప్రతి జిల్లా, మండలం, గ్రామం, మున్సిపాలిటీ, వార్డు నంబరు, ఇంటి నంబర్లకు ప్రత్యేక కోడ్ ఇవ్వడం ద్వారా ఈ సమాచారాన్ని నమోదు చేసేలా ప్రణాళిక శాఖ ఏర్పాట్లు చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు కులగణన ఫార్మాట్ ప్రకారం **పార్ట్ -1...** క్రమసంఖ్య, కుటుంబ యజమాని-సభ్యుల పేర్లు, యజమానితో సంబంధం, జెండర్, మతం, కులం, సామాజిక వర్గం, ఉప కులం, ఉప కులం ఇతర పేర్లు, వయసు, మాతృభాష, ఆధార్ నంబర్.**పార్ట్ -2...** ఎలక్షన్ కమిషన్ గుర్తింపు కార్డు, దివ్యాంగులైతే వైకల్య రకం, వైవాహిక స్థితి, వివాహ కాలం నాటికి వయసు, ఆరేళ్ల వయసులోపు పాఠశాలలో చేరారా లేదా?, పాఠశాల రకం, విద్యార్హతలు, 6-16 ఏళ్ల మధ్య వయసువారు బడి మానేస్తే ఆ సమయానికి చదువుతున్న తరగతి, వయసు, బడి మానేయటానికి గల కారణాలు, 17-40 ఏళ్లలోపు వారు విద్యను

వివరాలు 2లో

## ఫాంహౌస్ పార్టీ.. డీజీపీ జితేందర్‌కి కేసీఆర్ ఫోన్..!



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** జన్వాడ ఫాం హౌస్ పార్టీ ఘటన సంచలనంగా మారిన విషయం తెలిసిందే. హైదరాబాద్ శివార్లలో కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫామ్ హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీకి సంబంధించి మరో విషయం వెలుగులోకి వచ్చింది.రాజు పాకాల ఫామ్ హౌజ్‌లో క్యాసినో నిర్వహించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. క్యాసినోకు సంబంధించిన కాయిన్స్ స్వాధీన పరుచుకున్నారు. పార్టీలో పెద్ద ఎత్తున క్యాసినో నడిచినట్టు అధికారులు గుర్తించారు. నాలుగు సూట్ కేసుల్లో క్యాసినో మెటీరియల్ ను స్వాధీనం చేసుకున్నారు.జన్వాడ ఫాం హౌస్ పార్టీ పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరా తీశారు. తాజాగా డీజీపీ జితెందర్ కు ఫోన్ చేసి రాజ్ పాకాల, ఆయన సోదరుడు శైలేందర్ ఇళ్లలో తనిఖీలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు సెర్చ్ వారెంట్ లేకుండా ఎలా సోదాలు చేస్తారని ప్రశ్నించారు. వెంటనే తనిఖీలను ఆపాలని డీజీపీని కోరారు మాజీ సీఎం కేసీఆర్.

## కెటిఆర్ బామ్మర్ది ఇంటి దగ్గర హైటెన్షన్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** రాయదుర్గంలోని కెటిఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఇంటి దగ్గర ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. రాజ్ పాకాల ఇంట్లోకి వెళ్లేందుకు ఎక్సైజ్ అధికారులు, పోలీసులు ప్రయత్నించారు. ఎక్సైజ్ అధికా రులు, పోలీసులను బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, నేతలు అడ్డుకుం టున్నారు. రాజ్ పాకాల ఇంటిదగ్గరకు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేరుకోవడంతో హైటెన్షన్ నెలకొంది. రాజ్ పాకాల ఇంటి ముందు బిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. బిఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.కొత్త ఇల్లు కట్టుకొని ఇటీవలే రాజ్ పాకాల గృహ ప్రవేశం చేశారని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు వివేకానంద, సంజయ్‌లు ప్రశ్నించారు. మితిమీరి పని చేసే అధికారుల చిట్టా రాసుకుంటున్నామని, సొంత ఇంట్లో పార్టీ చేసుకుంటే తప్పేంటి అని పోలీసులను బిఆర్ఎస్ ఎంఎల్ఎలు నిలదీశారు. సొంత ఇంట్లో పార్టీ చేసుకోవద్దా అని అడిగారు.



# కులగణనపై ప్రణాళిక శాఖ ఫార్మెట్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగించకపోవడానికి గల కారణాలు, నిరక్షరాస్యులైతే చదువుకోకపోవడానికి గల కారణాలు.పార్ట్-3... ప్రస్తుతం ఏదైనా పనిచేస్తున్నారా?, చేస్తుంటే ఆ వృత్తి, స్వయం ఉపాధి అయితే సంబంధిత వివరాలు, రోజువారీ వేతన జీవులైతేఏ రంగంలో పనిచేస్తున్నారు?, కులవృత్తి, ప్రస్తుతం కులవృత్తిలో కొనసాగుతున్నారా లేదా?, కులవృత్తి కారణంగా ఏమైనా వ్యాధులు సంక్రమించాయా?, వార్షికాదాయం, ఆదాయ పన్ను చెల్లింపుదారులా?, బ్యాంకు ఖాతా ఉందా లేదా?పార్ట్-4... రిజర్వేషన్ల వల్ల పొందిన విద్య ప్రయోజనాలు, ఉ ద్యోగ ప్రయోజనాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన వారైతే కుల ధ్రువీకరణ పత్రం పొందారా?, సంచార లేదా పాక్షిక సంచార తెగకు చెందిన వారా?, రాజకీయ నేపథ్యం ఏమిటి?, ప్ర జాప్రతినిధిగా ఉంటే ప్రస్తుత పదవి ఏమిటి?, ఎన్ని సార్లు ప్రజాప్రతినిధిగా ఉన్నారు?, మొత్తం ఎన్ని సంవత్సరాలు ఉన్నారు?, నామినేటెడ్, కార్పొరేష న్, ప్రభుత్వ సంస్థలు వేటిలోనైనా సభ్యులా?పార్ట్-5... ధరణి పాస్‌బుక్ ఉందా, లేదా?, ఉంటే పాస్‌బుక్ నంబర్, భూమిరకం, విస్తీర్ణం, వారసత్వమా?, కొన్నదా?, బహుమానమా?, అసైన్డ్ భూమా?, అటవీ హక్కుల ద్వారా పొందినదా?, ప్రధాన నీటి వనరు, పండే పంటలు, ఏమైనా రుణాలు తీసుకున్నారా?, ఏ అవసరం నిమిత్తం తీసుకున్నారు?, ఎక్కడి నుంచి తీసుకున్నారు?, వ్యవసాయ అనుబంధంగా ఏదైనా పనిచేస్తారా?, కుటుంబానికి చెందిన పశుసంపద (ఆవులు, ఎడ్లు, గేదెలు, మేకలు, కోళ్లు, బాతులు, పందులు, ఇతరాలు) వివరాలు.పార్ట్-6... కుటుంబ స్థిరాస్తుల వివరాలు, ఆస్తుల సంఖ్య, చరాస్తుల వివరాలు, ఆస్తుల సంఖ్య, ప్రభుత్వం నుంచి పొందిన ప్రయోజనాలు, నివాస గృహం రకం, స్వభావం, మరుగు దొడ్డి ఉందా, లేదా?, ఉంటే వాడుతున్నారా? వంట కోసం ఉప యోగించే ప్రధాన ఇంధనం, ఇంటికి విద్యుత్ సదుపాయం ఉందా?

## జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి

**- కేంద్రాన్ని కోరిన ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ:అక్టోబర్ 27 :** దేశంలో జర్నలిస్టుల భద్రత రక్షణ కోసం ఒక చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పీసీఐ కోరింది. దేశంలో మీడియా సిబ్బంది అరెస్టులు తప్పుడు నిర్బంధాలు, బెదిరింపులపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్‌సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ఆమోదించింది. అయితే కౌన్సిల్ చైర్‌పర్సన్,సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి రంజన్ ప్రకాశ్ దేశారు నుంచి ఈ విషయంలో భిన్నాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ నివేదికకు సమర్ధన లభించటం గమనార్హం. ఈ నివేదిక కేంద్రానికి ప్రధానంగా మూడు ప్రతిపాదనలను చేసింది.అందులో మొదటిది దేశంలో జర్నలిస్టుల రక్షణ భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించటం. అలాగే, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా యాక్ట్‌కు మరిన్ని అధికారాలు కలిగించాలని ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించటం. చట్టాన్ని అమలు పరిచే సంస్థల ప్రవర్తన నిబంధనలను క్రోడీకరించాలని నివేదికలో పేర్కొన్నది.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్టు




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27:**మాజీ మంత్రి కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల సోదరుడు శైలేంద్ర పాకాల ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం నుంచి న్యాయవాది సమక్షంలో ఎక్సైజ్ అధికారులు సోదాలు నిర్వహించారు. శైలేంద్ర పాకాల ఇంటి వద్ద బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేసారు.ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడకు స్పెషల్ పార్టీ పోలీసులు భారీగా చేరుకున్నారు. పరిస్థితి ముదిరి తోపు లాట జరిగింది. దీంతో పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేటీఆర్ ఇంటి వద్ద బిఆర్ఎస్ నాయకులను భౌతిక దాడి చేస్తూ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందను,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను అరెస్ట్ చేసారు.

## 39 మంది పోలీసుల సస్పెండ్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :**తెలంగాణ స్పెషల్ పోలీస్‌కి చెందిన 39 మంది సిబ్బందిని తెలంగాణ పోలీసు శాఖ ఆదివారం సస్పెండ్ చేసింది. ఈ సిబ్బంది బెటాలియన్ క్యాంపస్ లోపల, వీధుల్లో నిరసనలలో నిమగ్నమై ఉన్నారు.వివిధ జిల్లాల్లో కానిస్టేబుళ్లు యూనిఫారంలో వీధుల్లోకి రావడం, నిరసనల నేపథ్యంలో ఈ సస్పెన్షన్‌లు జరిగాయి.రాజ్యాంగంలోని ఆర్టికల్ 311ను ప్రయోగించి సస్పెన్షన్ వేటు విధించింది. ఈ మేరకు పోలీస్ ఉద్యోగంలో ఉండి ధర్నాలు, ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న వారికి షాక్ ఇచ్చింది. సర్వీసులో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన 39 మంది టీజీఎస్పీ పోలీస్ కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.యూనిఫాం ధరించిన వారిలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని, నిరసనలను విరమించుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డాక్టర్ జితేందర్ సిబ్బందిని కోరారు. ఇటువంటి చర్యల కారణంగా చట్టపరమైన శిక్షలు విధించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. "ఒక రాష్ట్రం, ఒక పోలీసు" విధానం కోసం ఇటీవల పోలీసు కుటుంబాలు రోడ్ల మీదకు వచ్చాయి.

## ముగిసిన గ్రూప్-1 మెయిన్స్..

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :**రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. 563 పోస్టులకు 21 నుంచి మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహించారు. 7 రోజుల పాటు పరీక్షలు జరిగాయి.జీవో 29ను రద్దు చేశాకే పరీక్షలు జరపాలని కొందరు అభ్యర్థులు ఆందోళన చేసినా ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు.



## వ్యర్థాలను తొలగించే బాధ్యత బిల్డర్లదే: హైడ్రా కమిషనర్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోసారి స్పష్టతనిచ్చారు. ప్రభుత్వ అనుమతులు ఉన్న భవనాలను హైడ్రా కూల్చివేయదని హామీ ఇచ్చారు.సర్వే నెంబర్లు మార్చి, తప్పుడు సమాచారంతో అనుమతులు పొంది ఉంటే కనుక చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. తప్పుడు అనుమతులతో చెరువులు, నాలాలను ఆక్రమించిన నిర్మాణాలు కూల్చుతామని వెల్లడించారు. హైడ్రా వంద రోజులు పూర్తి చేసుకుందన్నారు. హైడ్రా అక్రమ నిర్మాణాలను కూల్చుతుందని, ఆ తర్వాత వ్యర్థాలను తొలగించే బాధ్యత బిల్డర్లదే అన్నారు. వ్యర్థాలను తొలగించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలువైన వస్తువులను తీసుకెళ్లి%ొ% మిగతా వ్యర్థాలను వదిలేస్తే హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. అలా కాని పరిస్థితుల్లో వ్యర్థాలను హైడ్రా తొలగిస్తే అందుకయ్యే ఖర్చును నిర్మాణదారుడి నుంచి వసూలు చేస్తామన్నారు.


## ఐఎఎస్‌లకు పోస్టింగ్‌లు

- ఆమ్రపాలికి టూరిజం ఎండీగా కీలక బాధ్యతలు
- కార్మికశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్
- వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణ
- జీఏడీ ముఖ్య కార్యదర్శిగా వాణిమోహన్



**తొలి అక్షరం/అమరావతి :అక్టోబర్ 27 :** తెలంగాణ నుంచి ఇటీవల ఏపీకి బదిలీ అయిన ఐఏఎస్ అధికారులకు ఏపీ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆదివారం ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ టూరిజం ఎండీగా ఆమ్రపాలికి పోస్టింగ్‌తో పాటు టూరిజం అథారిటీ సిఈఓగా అదనపు బాధ్యతలు కేటాయించారు. అంతేకాకుండా కార్మికశాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణ, జీఏడీ ముఖ్య కార్యదర్శిగా వాణిమోహన్‌కు బాధ్యతలు అప్పగించారు.మరో ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రోస్‌కు మాత్రం ఎలాంటి బాధ్యతలు అప్పగించలేదు. కాగా డీఓపీటీ ఆదేశాల మేరకు ఇటీవలే ఏపీలో నలుగురు ఐఏఎస్ అధికారులు రిపోర్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్‌కు అధికారులు ఆమ్రపాలి, రొనాల్డ్ రోస్, వాకాటి కరుణ వాణిప్రసాద్ రిపోర్టు చేశారు. మరోవైపు ఏపీ నుంచి రిలీవ్ అయిన ముగ్గురు ఐఏఎస్ అధికారులు తెలంగాణ సీఎస్ శాంతికుమారికి రిపోర్ట్ చేశారు. అంతకుముందు ఏపీకి వెళ్లేందుకు నలుగురు అధికారులూ నిరాకరించారు. తెలంగాణలోనే కొనసాగేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశారు. చివరకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో ఏపీలో రిపోర్టు చేశారు.

## హనుమకొండ జిల్లాలో విషాదం.. నీటి సంపులో పడి చిన్నారి మృతి



**తొలి అక్షరం/భీమదేవరపల్లి,అక్టోబర్ 27 :** ప్రమాదవశాత్తు నీటిసంపులో పడి చిన్నారి గడిపె అస్మిక(3) మృతి చెందిన విషాదకర ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గడిపె సంపత్, స్వర్ణలకు ముగ్గురు సంతానం. దినసరి కూలీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కాగా, ఆదివారం అస్మిక తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగా అస్మిక ఆడుకుంటూ వెళ్లి నీటి సంపులో పడింది.అటుగా వెళ్తున్న అస్మిక మేనత్త కూతురు సుశాంకిత నీటి సంపులో పడి ఉన్న బాలికను చూసి వెంటనే బయటకు తీసి కుటుంబసభ్యులకు సమాచారం అందించింది.108కి సమాచారమందించగా సిబ్బంది వచ్చి అస్మిక మృతి చెందినట్లు వెల్లడించారు. అస్మిక తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్ఐ దివ్య తెలిపారు. అస్మిక మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

## ఫామ్‌హౌస్ రైడ్‌లో 40 మంది పాల్గొన్నారు : కమలాసన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27 :** సైబరాబాద్ పోలీసులతో కలిసి ఎక్సైజ్ పోలీసులు ఆదివారం తెల్లవారు జామున జాయింట్ ఆపరేషన్ నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి తెలిపారు. రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌పై రైడ్ చేశామని వివరించారు. ఈ పార్టీలో 40 మంది పాల్గొన్నారని వెల్లడించారు. వీరిలో 18 మంది మహిళలు ఉన్నారన్నారు. 12 ఇంపోర్టెడ్ బాటిళ్లు, న్యూఢిల్లీ నుంచి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్(ఎన్‌డిపిఎల్) మద్యం బాటిళ్లు, మహారాష్ట్ర నుంచి ఎన్‌డిపిఎల్ మద్యం బాటిళ్లు 11కెఎఫ్ అల్ట్రా బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఈ పార్టీని రాజ్ పాకాల నిర్వహించారన్నారు. ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ పార్టీ నిర్వహించారని వెల్లడించారు. పార్టీలో ఎన్‌డిపిఎల్‌ను సర్వ్ చేశారన్నారు. ఎక్సైజ్ నిబంధనలను ఉల్లంఘించి ఈ రెండు నేరాలకు పాల్పడ్డారన్నారు. ఈ విసయంపై చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామని వెల్లడించారు. ఈ రెండు నేరాలపై ఎక్సైజ్ యాక్ట్ 34(a),34(1),9(1) కింద కేసులను నమోదు చేశామని కమలాసన్ రెడ్డి వెల్లడించారు.

## నమ్మి ఓట్లేస్తే ప్రజల గొంతు కోస్తున్న కాంగ్రెస్ : హరీశ్ రావు



**తొలి అక్షరం/సిద్దిపేట,అక్టోబర్ 27:** నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ మూడుసార్లు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసి, నేడు అధికారంలోకి రాగానే రైతులకు రైతుబంధు ఇవ్వకుండా మోసం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు( విమర్శించారు. ఆదివారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్‌తో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపడచులకు రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని ఒకటి కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టిందని మండిపడ్డారు.అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కేసీఆర్ హయాంలో వానకాలం, యాసంగికి రైతుబంధు ఇచ్చారన్నారు. కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని, తులం బంగారం దేవుడెరుగు కల్యాణ లక్ష్మి కూడా ఇవ్వట్లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఏడాదిలోపు లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 11 నెలలు కావొస్తుంది. కానీ, 25000 ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. పీఆర్సీ ఇస్తామన్నారు కాని దానిని కూడా ఇవ్వలేదన్నారు. పేదోడికి ఇళ్లు ఇవ్వకుండా.. ఉన్న ఇండ్లను కూడా కూలగొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మాయమాటలతో నమ్మించారు. ప్రజలు నమ్మి ఓటేస్తే గొంతుకోస్తున్నారని మండిపడ్డారు.

## నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు : నటుడు విజయ్

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 27:** "నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు" అని నటుడు విజయ్ అన్నారు. సినీ రంగంతో పోలిస్తే రాజకీయ రంగం చాలా సీరియస్ అని పేర్కొన్నారు.విల్లుపురం సమీపంలో నిర్వహించిన తమిళగ వెట్రి కళగం పార్టీ మొదటి మహానాడులో ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలతోపాటు వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సభకు వేలాదిమంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక



**తొలి అక్షరం/గణపురం:అక్టోబర్ 25:** మండలంలోని చెల్పూర్ గ్రామంలో టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దుగ్గిశెట్టి హరి కృష్ణ, ఊర నవీన్ రావు, అధ్యక్షులుగా జక్కం భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా పొనగంటి సతీష్, ఉప అధ్యక్షులుగా దొంగల నవీన్ రెడ్డి, కోశాధికారిగా వీరమనేని రాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా కోరే మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఓసి త్రీ ప్రైవేట్ కార్మికులు



**తొలి అక్షరం/గణపురం:అక్టోబర్ 25:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఓసి త్రీ ప్రైవేటు కార్మికులు (ట్రక్ ఆపరేటర్స్) సింగరేణి ప్రైవేట్ కార్మికులకు దసరా బోనస్ గా రూ. 5000 ఇచ్చి కార్మికుల కుటుంబాలలో పండుగ వాతావరణం నిలిపినందుకుగాను ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గండ్ర సత్యనారాయణ రావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల దీపక్ పటేల్,బాలకృష్ణ పటేల్, లక్ష్మీనారాయణ, సురేందర్ ఉపేందర్, శివ, సంపత్, సతీష్, చందర్, రమేష్, రాజు అంబటి, రాజు, అంజయ్య, రవీందర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మురళి నాయక్ కుటుంబం



**తొలిఅక్షరం/మహబూబాబాద్ టౌన్,అక్టోబర్ 27** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్నటువంటి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను బొమ్మర యశస్వినీ, శ్రీకాంత్‌లను ఆశీర్వదించిన మహబూ బాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ వారి సతీమణి ,ఉమా మురళి నాయక్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు వార్డుల కౌన్సిలర్లు మరియు ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు యూత్ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఎస్ఐ నాగేశ్వరరావు పనితీరు హర్షనీయం

**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 27** మహబూబాబాద్ పట్టణ ప్రజల భద్రత దృశ్య ప్రధాన రహదారులలో అడ్డుగా రోడ్లకు ఇరువైపున ఉన్న వాహనాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ , కూడళ్లలో వాహన తనిఖీలను నిర్వహిస్తూ ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనలను అర్థమయ్యేలా తెలియపరుస్తూ, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించని వారికి సూచనలను తెలియపరుస్తూ, ట్రాఫిక్ అధికారి తన కర్తవ్యాన్ని నిజాయతీ, నిబద్ధతతో పనిచేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ పనితీరుకు సెల్యూట్



# ఊర్లో ఉండాలా ఊరు విడిచిపోవాలా..?

- ఊరు ఉక్కిరి బిక్కిరి పట్టించుకునే నాథుడే లేడు బాధతో మరిపెడ వాసులు
- మరిపెడ విద్యా హెర్బల్ ఫ్యాక్టరీనీ వెంటనే మూసివేయాలి




**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ,అక్టోబర్ 25:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని విద్య హెర్బల్ ఫ్యాక్టరీకి పర్మిషన్ ఎవరిచ్చారో ఎందుకు ఇచ్చారో తెలియదు గాని ఇప్పుడు మేము మాత్రం కారంగాటుతో పిల్ల జల గుడ్డు గోదా చనిపోయే పరిస్థితికి వచ్చాం అంటూ స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అనారోగ్యాల పాలవుతున్నాం తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులకు గురవుతున్నాం అంటూ ప్రజలు ఎంత మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేడు విద్యా హెర్బల్ కారంమిల్లు ఫ్యాక్టరీ నుండి విషవాయువులు విడుదల వలన చిన్నపాటి గాలివిచిన విపరీతమైన కారం ఘటు దుమ్ము ధూళితో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారుదీనివలన మరిపెడ ప్రజలు మరియు చుట్టుపక్కల నివసిస్తున్న సుమారు 5 కిలోమీటర్లు మేర వివిధ గ్రామాల ప్రజలు వ్యవసాయ రైతులు రహదారిపై వెళ్తున్న వాహనదారులకు కళ్ళు మంటలు చర్మ వ్యాధులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ముఖ్యగా ఫ్యాక్టరీ నిర్మాణం తర్వాత శ్వాసకొస సమస్యలతో ఎక్కువగా చనిపోవడం విశేషం గత కొద్ది రోజులుగా గ్రామస్తులు ఫ్యాక్టరీ మూసివేతకు చేస్తున్నా పోరాటంను ఫ్యాక్టరీ యాజమాన్యం గ్రహించి ఈ మధ్య కొంతమంది స్థానికులను వారి ధన బలంతో తమకు అనుకూలం చేసుకొని అంత ఒకే ఇక్కడ సమస్యనే లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు కానీ ప్రజలు మాత్రం తీవ్ర అగ్రహంతో ఉన్నారు ఎట్టి పరిస్థితుల్లో ఫ్యాక్టరీ మూతపడే వరకు ఊరుకునే ప్రసక్తే లేదు అంటున్నారు త్వరలోనే ఫ్యాక్టరీ ముట్టడి చేసి పెద్ద ఎత్తున ఎత్తున ధర్నా చేస్తాం అని హెచ్చరిస్తున్నారు.

# ఏఈల సమస్యలు పరిష్కరించాలి

- మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి
- ప్రభుత్వం ఎఈలను తొలగించే కుట్ర చేస్తుంది...!
- డీఎస్సీ (డిజిటల్ క్రాప్ సర్వే) పేరుతో ఎఈలు ఇబ్బందులకు గురవుతున్నారు
- డిఎస్సి కు గ్రామాల్లో చదువుకున్న నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్



**తొలి అక్షరం/గణపురం,అక్టోబర్ 27:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎఈల సమస్యలను పరిష్కరించాలని , డిఎస్సీ (డిజిటల్ క్రాప్ సర్వే) పేరుతో ఎఈ లు అనేక ఇబ్బందులు పడుతున్నారని జయశంకర్ భూపాలపల్లి గండ్ర యువసేన జిల్లా అధ్యక్షులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎఈల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇప్పటికే 49 రకాల పనులు చేస్తూ ఎఈ (వ్యవసాయ విస్తరణ అధికారి) లు రైతులకు అందుబాటులో ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ పని చేయాలని ఒత్తిడి చేస్తూ , సాకులతో సుమారు 160 మంది AEO లను సస్పెండ్ చేయడం మంచిపరిణామం కాదని, ఎఈ లలో చాలా మంది మహిళలు ఉన్నారని కనీసం వారిపట్ల కూడా సానుకూల దృక్పథం లేకపోవడం బాధాకరమని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 15000000 (ఒక కోటి యాభై లక్షల) ఎకరాల్లో సాగువిస్తీర్ణం ఉందని, కేవలం 2604 మంది ఎఈ లు మాత్రమే ఉన్నారని, ఒక్కో ఎఈ కు 5 నుండి 8000 ఎకరాల చొప్పున పని ఉందని, అయినప్పటికీ పంట వివరాలు నమోదు, రైతు బంధు, రైతు భీమా, పీఎం కిసాన్, ధాన్యం కొనుగోలు సరఫరా, తదితర పనుల్లో చురుగ్గా పనిచేస్తున్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సి (డిజిటల్ క్రాప్ సర్వే) పేరుతో ఎఈ లను ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇప్పటికైనా వారి పట్ల కనికరించి సస్పెండ్ చేసిన 160 మందిని విధుల్లోకి తీసుకొని , ఉద్యోగ భద్రత కల్పించాలని, దీనిపై వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఏఈ లకు సహకరించాలని పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.డీఎస్సీ (డిజిటల్ క్రాప్ సర్వే) కు గ్రామాల్లో చదువుకున్న నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరారు.**డీఎస్సీ (డిజిటల్ క్రాప్ సర్వే) కేంద్ర నిర్ణయం...**అసలు అనేది కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని పంటల ఇన్సూరెన్స్ , విపత్తు సమయంలో పంట నష్టంపై అంచనా, పంటల ఎగుమతి , దిగుమతి, మార్కెటింగ్ , తదితర అంశాలపై ఉపయోగపడేలా ఈ సర్వే స్కీం తీసుకువచ్చారు. కానీ దానిపట్ల రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలు సరిగా లేవని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో మరియు కర్ణాటక, తమిళనాడు, ఒడిసా రాష్ట్రాలలో రెవెన్యూ సిబ్బంది, గ్రామ సహాయకులు, నిరుద్యోగ యువత సహకారంతో , ప్రవేట్ ఏజెన్సీ లతో సర్వే అమలు చేస్తున్నారని , కేవలం మన రాష్ట్రంలో ఎఈలను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురుచేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్యలపై స్పందించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# 30 వసంతాల... (ఆ)పూర్వ విద్యార్థుల అత్మీయ సమేళ్ళనం..!!

- గురువులకు వందనం,మీరు లేనిది మేములేం
- గురువులను ఘనంగా సత్కారించి,మనోభావాలు వెలిబుచ్చిన పూర్వ విద్యార్థులు



**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 27:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునిగలవీడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 1993-94 లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో రావిరాల, మదనతుర్తి, శ్రీరామగిరి, సింగారం, బొజ్జన్నపేట, మునిగలవీడు విద్యార్థులతో పాటు సుమారు 40 మంది పూర్వవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాడు విద్య నేర్పిన విశ్రాంత ఉపాధ్యాయులు వీరభద్రాచారి, వీరమల్లు, యాకిరెడ్డి, దక్షిణామూర్తి, అనంతయ్యలను దుశ్శాలువాలులతో ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా సత్కరించబడిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నతస్థాయి, స్వశక్తితో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిప్ప సమ్మయ్య, జక్కుల సంపత్, రామగిరి కిష్టయ్య, మార్క యాలాద్రి, పాలెపు ఏకాంతం,మహేష్, పరమేష్,రమేష్, గజ్జినర్సయ్య, జయప్రద, గొపగాని యాకయ్య, పాము వెంకన్న, గొల్లపల్లి వెంకన్న ,పొరండ్ల సమ్మయ్య, లత స్వాతి, కోరుకొప్పుల మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# మృతిచెందిన కుటుంబ సభ్యులను పరమర్శించిన వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు

- పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 27:** ఈరోజు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన మోడం రమేష్ రాజు గార్ల తల్లి మోడం లసుమమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు మరియు పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అదేవిధంగా వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బల్లె రాజు గౌడ్, అత్తి కుమారస్వామి వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వల్లందాస్ రంగయ్య ఎక్స్ ఎంపీపీ, పంతంగి ఉప్పలయ్య మాజీ ఉపసర్పంచ్, నరకుడు రవీందర్ పర్వతగిరి మండల ఎస్సీ సెల్ కన్వీనర్, మేకల రమేష్ మాజీ వార్డ్ మెంబర్, వల్లందాస్ చిన్న రంగయ్య వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, నరుకుడు యాకయ్య వడ్లకొండ కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్, రంగు సమ్మయ్య, వల్లందాస్ రవి కాంగ్రెస్ నాయకులు, వల్లందాస్ రామచందర్ కాంగ్రెస్ నాయకులు, వల్లందాస్ ఏలియా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అత్తి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 27:** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన కొంగ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసిన అత్తి కుమారస్వామి వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అదేవిధంగా వల్లందస్ రంగయ్య ఎక్స్ ఎంపీపీ, జుట్టుకొండ పెద్ద నరసయ్య, నరకుడు రవీందర్ పర్వతగిరి మండల ఎస్సీ సెల్ కన్వీనర్, వల్లందాస్ చిన్న రంగయ్య వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, చింతకాయల సమ్మయ్య కాంగ్రెస్ నాయకులు,జుట్టుకొండ దేవేందర్ కాంగ్రెస్ నాయకులు, కన్నె రవి కాంగ్రెస్ నాయకులు, మేకల రాజకుమార్ కాంగ్రెస్ నాయకులు, ఎండి పాషా కాంగ్రెస్ యువ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నరుకుడు సాలయ్య, మంద కొమురయ్య, జుట్టుకొండ నాగయ్య, మరియు గ్రామస్తులు ఎం రాజయ్య, జి సదయ్య, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలు వెంటనే చెల్లించాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 27 :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంకర బోడ్ మహబూబాబాద్ లో జరిగిన అత్యవసర సబ్ కమిటీ సమావేశంలో టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండలశాఖ అధ్యక్షులు ఘణపురం భిక్షపతి మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో,మా ప్రభుత్వం ఏర్పడగానే తక్షణమే పెండింగ్ లో ఉన్న అన్ని డీఏలు మరియు అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని,ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు తీరుస్తామని ప్రకటించి,తీరా ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా,డీఏ లు ప్రకటించకపోగా, ఊరించి, ఊరించి చివరికి ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆకాంక్షలకు విరుద్ధంగా,ఏదో నామమాత్రంగా ఇప్పుడు ఒక డీఏ మార్చిలో ఒక డీఏ అని ప్రకటించి ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆశల మీద నీళ్లు చల్లిందనీ,దీన్ని టిపిటిఎఫ్ మహబూబాబాద్ మండల శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తుందనీ"అన్నారు.తక్షణమే పెండింగ్ లో ఉన్న అన్ని డీఏ లు మరియు పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేసారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ చిందం శ్రీనివాస్ సీనియర్ నాయకులు బానోత్ రవీందర్ అక్కినపల్లి బాబురావు సిరికొండ నాగేశ్వరరావు గారలు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలో మహేశ్వర గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు కుమారుడు హృతిక్ సాయి, స్నేహల నిశ్చితార్థం (ఎంగేజ్మెంట్) వేడుకలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి,ఈ కార్యక్రమంలో టీపీసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ,మండల అధ్యక్షులు బక్కి అశోక్,రామాలయ కమిటీ చైర్మన్ శ్రీ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ,గుంటుపల్లి ప్రభాకర్ రావు,గంధం సుధాకర్, మహ్మద్ షబీర్,భానుప్రకాష్,ఈదునూరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,దిలీప్,రామరాపు రాము,మహ్మద్ అప్జల్,తదితరులు పాల్గొన్నారు.

# సతేమ్మకు నివాళులర్పించిన నెక్కొండ మండల మోకు దెబ్బ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ,అక్టోబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు, నెక్కొండ మాజీ వైస్ ఎంపిపి. దొనికెన సారంగపాణి గౌడ్ మాతృమూర్తి సత్తెమ్మ స్వర్గస్తులయ్యారు. విషయం తెలిసిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆమె స్వగృహంలో సత్తెమ్మ పార్తీహ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కీ శే. సత్తెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు సొల్టీ సారయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,గౌరవ సలహాదారులు మాచర్ల ఐలుమల్లు గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,నెక్కొండ, చెన్నారావు పేట మండలాల మోకుదెబ్బ అధ్యక్షులు లింగాల వెంకట్ గౌడ్,గోడిశాల మల్లయ్య గౌడ్,పులి ప్రసాద్ గౌడ్,బీసీ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబరాతి మల్లేశం, మాచర్ల నారాయణ గౌడ్,బూరగాని సతీష్ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ తిరుపతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాటేడు కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్ 27:** తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా హనుమాండ్ల తిరుపతి రెడ్డిని మాటేడు కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ తో కలిసి షాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ అందరి అభిమానం వల్లనే నన్ను ఏఎంసి చైర్మన్ గా నియమించడానికి సాధ్యపడిందని ఎల్లవేళలా రైతుల పక్షాన ఉంటూ రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. సన్మానించిన వారిలో మహంకాళి సురేందర్, తలారి వెంకటేష్, మహంకాళి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన వెలికట్టే, కానాపురం కాంగ్రెస్ నాయకులు





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్ 27:** ఇటీవల తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో వేదిక కూలిన ఘటనలో గాయపడి హైదరాబాదులో చికిత్స అనంతరం బంజారాహిల్స్ లోని ఆమె స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని ఆదివారం మండలంలోని ఉమ్మడి వెలికట్ట ఖానాపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పరామర్శించారు. అనంతరం వచ్చేనెల 6 నుండి 8 వరకు వెలికట్ట గ్రామంలో నిర్వహించే శ్రీ గణపతి, సుబ్రమణ్య, నవగ్రహ, నాగరాజ, శిలాధ్వజ స్తంభ సహిత శివాంజనేయస్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్తింటి హరీష్ బచ్చలి లక్ష్మణ్ రాజేందర్ నాయక్ వెంకన్నగౌడ్ మేకల కుమార్ యాదగిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైన్‌లను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేంద్ర రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్27:** సమస్యల పరిష్కారంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేంద్ర రెడ్డి ఆదివారం 31వ డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు.కాలనీలో పర్యటిస్తూ నేరుగా అంతర్గత రోడ్లను, సైడ్ డ్రైన్ లను పరిశీలించారు.భారీ వర్షాల నేపథ్యంలో జులైవాడు ప్రాంతాల నుంచి వర్షపు నీరు నేరుగా నంది హిల్స్ కాలనీ మీదుగా వెళుతున్న పరిణామం లో చాలా ఇల్లు వరకు వరద ఉద్ధతిలో ఉంటున్న విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా చేస్తూ వస్తున్నామని ఐదేళ్లలో ప్రతి కాలనీలను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారుసంబంధిత అధికారులు కాలానిలో పర్యటించి నివేదికలు అందించాలని ఫోన్ ద్వారా ఆదేశించారు.స్థానికంగా ఉన్న పంచముఖ ఆంజనేయ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ లు మాధవి,మోహన్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి,కాలనీ అధ్యక్షులు, పెద్దలు తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన వడ్డే రమ-సమ్మయ్య దంపతుల ఏకైక పుత్రిక సౌజన్య-సునీల్ లవివాహ వేడుకకి హాజరై దంపతులిద్దరిని ఆశీర్వదించిన నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు నెక్కొండ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, సీనియర్ నాయకులు చల్లా కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు గరికపాటి కృష్ణారావు, మాజీ వార్డ్ మెంబర్ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తోట సాంబయ్య,మాజీ ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, సీనియర్ నాయకులు గరికపాటి శ్రీనివాస్, నెక్కొండ మండల మాజీ యూత్ అధ్యక్షులు జుట్టుకుండా వేణుగోపాల్, పోరండ్ల శ్రీనివాస్, ఎర్ర సతీష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కెఆర్ నాగరాజుని కలిసిన జమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్





**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 27:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం పరిధిలోని జమాల్ పురం అభివృద్ధి కార్యక్రమాలను ఒక్కటొక్కటిగా పూర్తి చేస్తూ గత ప్రభుత్వాల వెనుకబాటు తనాన్ని ఎండ కడుతూ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్న జమాల్ పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను కనకయ్య యాదవ్ 1) జమాల్ పురం నుండి వడ్లకొండ ఎస్సీ కాలనీకి పోయే రహదారి మధ్యలో పానేశా వాగు ఉంది, దానిపై మినీ బ్రిడ్జి మరియు బీటీ రోడ్డు మంజూరు చేయించడానికి కృషి చేస్తున్నారు. అదేవిధంగా 2) బతుకమ్మ వేయుట కొరకు మహిళలు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వాలలో మిషన్ కాకతీయ కమిషన్ కాకతీయ అన్ని రకాలుగా కమిషన్లు పొందిన కనీసం బతుకమ్మ మెట్లు కూడా కట్టించన పరిస్థితులు కనుక చెరువు మెట్లు మంజూరు కు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.3) జమాల్ పురం గ్రామంలో 17 మహిళా సంఘ గ్రూపులు ఉన్నాయి, ప్రతి గ్రూపుకు 15 మంది చొప్పున 255 మంది మహిళలు ఉన్నారు,తమ గ్రూపుల అభివృద్ధి నిమిత్తం నిర్వహణ కోసం మహిళ కమ్యూనిటీ హాల్ మంజూరు కు ప్రయత్నం జరుగుతుంది. అదేవిధంగా జమాల్ పురం గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ రాతపూర్వకంగా రాసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కి ఇవ్వడం తో పాటు ప్రభుత్వం దగ్గరుండి జమాల్ పురం గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ ప్రజల తో కలిసి ఆ లేఖను ఎమ్మెల్యేకు అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బండి సదయ్య, పిడుగు లింగయ్య, భైరబోయిన సదయ్య, మెరుగు నవీన్, గోదారి శ్రీనివాస్, గోదారి సంపత్, కారింగుల కిషన్, సింగం రాజు, గోపరాజు సంపత్, భైరబోయిన శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒక డిఏ ప్రకటనతో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి

**• రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం విచారకరం • భద్రయ్య ఆంగోత్ (డి.టి.ఎఫ్) మండల అధ్యక్షుడు-ప్రధాన కార్యదర్శి యాకయ్య**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,అక్టోబర్ 27:** డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ సమావేశంలో అధ్యక్షులు అంగోత్ భద్రయ్య మాట్లాడుతూ...ఐదు వాయిదాల కరువు భత్యం(డి.ఎ) పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే ప్రభుత్వం విడుదల చేయడం విచారకరం అన్నారు.ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఎ విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గత పదినెలలుగా ఓపిక పట్టాం అన్నారు. తదుపరి మరో రెండు వాయిదాలు బకాయి పడడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది.వినిమయ ధరల సూచీకి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతుంది.గత కొన్నేళ్ళుగా రాష్ట్రంలో ఈ ఆనవాయితీని పాటించటం లేదఅన్నారు.ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పు డు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందఅన్నారు.ఉద్యోగుల జెఎసితో సిఎం జరిపిన చర్చల అనంతరం కనీసం రెండు వాయిదాల డి.ఏ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులుగా భావించాం మంత్రివర్గం నిర్ణయం కోసం ఆశగా ఎదురు చూశాము.కానీ ఒక్క వాయిదాడి.ఎ మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగులు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డి.ఎలకే ఆర్థిక పరిస్థితి ఆటంకమౌతుందా అని ప్రశ్నినిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః సమీక్షించు కోవాలని డెమొక్రటిక్ టీచర్, ఫెడరేషన్, పక్షనకోరుతున్నాంఈ కార్యక్రమములో నాయకులు ఉమాశంకర్, వెంకటేశ్వర్లు, కట్టస్వామి,కొమురయ్య,రవి,మంజులరాణి,వీరన్న ,శ్రీనివాస్.

## నెక్కొండ మండల మాజీ వైస్ ఎంపీపీ దోనికేన సారంగపాణికి మాతృవియోగం పరామర్శించిన పెద్ది స్వప్న



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ వైస్ ఎంపీపీ దొనికెన సారంగపాణి తల్లి సత్తెమ్మ అనారోగ్యం తో మరణించడం జరిగింది వారి భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ,ముఖ్య నాయకులు అబ్దుల్ నబి, మాదాసి రవి,లింగాల వెంకన్న,కత్తుల సదానందం, ఆలకుంట సురేందర్, దొమ్మటి పురుషోత్తం,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## తెలంగాణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఏనుగల్లు పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 27:** పర్వతగిరి మండలం ఏనుగల్లు పంచాయతీ కార్యదర్శి గుగులోతు యాకూబ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ రోజు హనుమకొండలో టీఎన్జీవోస్ భవన్ లో సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ గా పర్వతగిరి మండలం రోల్లకల్ పంచాయతీ కార్యదర్శి భూక్య సుమన్, జిల్లా ఆర్గనేజింగ్ సెక్రటరీగా భూరుగుమల్ల పంచాయతీ కార్యదర్శి కిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సాయం..



**తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్27:** ఆపత్కాలంలో ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న స్నేహితుని కుటుంబానికి మేమున్నాంఅంటు 40 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేసి తమ దాతృత్వనిచాటుకున్నారు.వివరాల్లోకి వెళ్ళితే నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన అలువాల రాజు ఇటీవలి మరణించగా ఆ కుటుంబాన్ని చిన్నానాటి స్నేహితులు మడిపెల్లి రాణీ,ఆలువాల సైదులు,రత్నపురం శంకర్,మల్యాల అశోక్ లు అలువాల రాజు భార్యను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## టిఎడియు రాష్ట్ర అధ్యక్షుడి గృహ ప్రవేశంలో పాల్గొన్న ఆటో డ్రైవర్లులు

**తొలి అక్షరం/హసన్‌పర్తి : అక్టోబర్ 27:** తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది గుడిమళ్ళ రవికుమార్ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా టిఏడీయు ఆటో డ్రైవర్లు రవికుమార్ కి భద్రకాళి అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో జన్ను కిషన్, మేకల రవీందర్, ఇమ్మిడి శెట్టి రాజు, గౌని రాజు, నవీన్, వీరాస్వామి, అంజయ్య, సదానందం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులపై ఉన్న మమకారానికి కృతజ్ఞతలు

- ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన జెఏసి నేతలు





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 27:** క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు యుద్యోగ సంఘాల నేతలు కృత్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి , ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసొపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. ఆదివారం ఖమ్మం లోని ప్రజాభవన్ లో ఆయన్ను టిఎన్‌జిఓస్, టిజిఓ, జెఏసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జె ఏ సి నాయకులు భట్టిని శాలువాతో సన్మానించి కృత్ఞతలు తెలియజేసారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ కార్యదర్శి దేవరకొండ సైదులు, టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టి ఎన్ జి ఓ ఎస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు. **- ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే ...**రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉపాధ్యాయుడి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని తమ దృష్టికి తీవాల్సిన భాధ్యత సంఘాలపై ఉందని ఆ భాధ్యత మరువవద్దని హితవుపలికారు.

# జన్వాడ ఫార్మ్ హౌస్‌లో పోలీసుల అక్రమ చొరబాటు చర్య

- కాంగ్రెస్ బిజెపి కలిసి ఆడుతున్న నాటకం
- కేటీఆర్‌ను ప్రజలు రక్షించుకుంటారు
- పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట మాజీ శాసనసభ సభ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/నర్సంపేట,అక్టోబర్ 27:** జన్వాడ ఫార్మ్ హౌస్ కేటీర్ ఇంట్లో పోలీసులు సోదాలు చేయడం పై మండిపడ్డ బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీని యర్ నేత నర్సంపేట నియోజక వర్గ మాజీ శాసన సభ్యులుపెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లడుతూ..కే.టీ.ఆర్ ఇంటి పై దౌర్జన్యంగా దాడి చేయడం ఖండిస్తున్నాం కారణం, వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారు?ప్రతిపక్ష పార్టీ నేత ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరి స్తున్నారు ఎక్కడ ఎదో జరిగితే అది కే.టీ.ఆర్ కి ఎం సంబంధం!రేవంత్ సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయి రేవంత్ సోదరుల ఇళ్ళ పై పోలీసులకు ఇలాగే చేసే దమ్ముందా?కాంగ్రెస్,బీజేపీ కలిసి ఆడుతున్న నాటకం నిజామ్ కాలం లో కూడా ఇంతలా దుర్మార్గంగా పనిచేయలేదు చిల్లర దాడులు మమ్మల్ని బయపెట్టలేవు మాకు అరెస్టులు కొత్త కాదు ఎఫ్ ఐ ఆర్ సెర్చ్ వారెంట్ లేకుండా సోదాలు ఎలా చేస్తారు?ప్రభుత్వ వైఫల్యాల తో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకే ఇలాంటి దాడులుప్రతిపక్ష నేతగా ప్రజల్లో కేటీఆర్ కి వస్తున్న ఆదరణ తట్టుకోలేకే దాడులు వరదల సందర్భంగా భౌతిక దాడులు చేస్తేనే ఎం కాలేదని ఇప్పుడు పోలీసులను వాడుతు న్నారుప్రజా గొంతుకైన కేటీఆర్ కి సమాధానం చెప్పలేక చిల్లర వేషాలు పొంగులేటి ఇంట్లో విదేశీ వాచీల వ్యవహారం ఎటుపోయింది మంత్రుల ఇళ్ళల్లో సోదా చేస్తే మీరనుకున్నయి దొరుకుతాయిఎన్ని కుట్రలు చేసినా మా ప్రజాపోరాటం ఆగదుప్రజలే కె.టీ.ఆర్ ని రక్షించు కుంటారులేనివి ఉన్నట్టు సృష్టించి కేసులు బనాయించాలని చూస్తున్నారుమీరు ఎంత దుర్మార్గానికి దిగజారినా ఇమేజ్ పెరుగుతుంది తప్ప తగ్గదు కార్పొరేట్లకు దోచే కుట్రను దారిమరల్చేందుకే ఇదంతా చట్ట పరిధిలో పనిచేయకపోతే డీజీపీ సమాధానం చెప్పాల్సి ఉంటుంది తప్పకుండా తగిన మూల్యం తప్పదు కాంగ్రెస్ చెప్పినట్లు కాకుండా పోలీసులంతా చట్ట పరిధిలో పని చేయండి..రౌడీల్లాగా చట్టవిరుద్దంగా పోలీసులు వస్తున్నారు అనుమతి లేకుండా రావడాన్ని ఎలా అర్థం చేసుకోవాలివెంటనే సోదాలు అపి పోలీసులు వెనక్కి రావాలి దాడులు ఇలానే కొనసాగితే పోలీసుల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలి

- పర్వతగిరి మండల ఉద్యమకారుల అధ్యక్షుడు చల్ల వెంకన్న





**తొలి అక్షరం/ పర్వతగిరి, అక్టోబర్ 27:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కేంద్రంలో ఉద్యమకారుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా పర్వతగిరి మండల ఉద్యమకారుల అధ్యక్షుడు చల్ల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీపావళి పర్వదినం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి గాను లబ్ధిదారుల లిస్టు సిద్ధం చేయనున్నది . ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల . రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల కు తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామాలలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పర్వతగిరి మండల శాఖ అధ్యక్షులు చల్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన పర్వతగిరి మండల తెలంగాణ ఉద్యమకారుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది . రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమకారుల కు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని ప్రజా పాలన దరఖాస్తులలో తెలంగాణ ఉద్యమకారుల కు ఒక కాలం ఏర్పాటు చేసి ఉద్యమకారుల యొక్క వివరాలను సేకరించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారులకు ఒక గుర్తింపు కార్డును ఏర్పాటు చేసి జార?ండ్ తరహాలో ఉద్యమకారుల వృద్ధి మరియు బస్సులు రైళ్లలో ఉచిత ప్రయాణం బస్సు పాసులు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులను ఇప్పుడున్న ప్రభుత్వం గుర్తించాలని రాష్ట్రంలో ఉన్న. 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరులో 10 శాతం ఉద్యమకారుల కేటాయించాలని ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలం. ప్రతి గ్రామంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ప్రాధాన్యత కల్పించాలని ఉద్యమకారుల సంఘం ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది . తెలంగాణ రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం కృషి చేయాలని మనవి చేయుచున్నాము. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక సందర్భాలలో ఆర్థికంగా నష్టపోవడం జరిగింది . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ప్రతి సంక్షేమ పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది . నిధులు. నియామకాల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు చల్ల వెంకన్న, కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు వడ్లకొండ రమేష్, కార్యదర్శి గొల్లపల్లి హరికృష్ణ, సహాయ కార్యదర్శి ఎం డి గఫర్ బాయ్, మండల కోశాధికారి గరువు రాజు,ఉద్యమకారులు బొట్ల మధు, బూర శ్యాంసుందర్ గౌడ్, చక్రు నాయక్, మోహన్, కుమార్, కత్తుల శ్రీనివాస్,నాగరాజు, బరిగల విజయ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# మొగుళ్ళ శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్27:** మొగుళ్ళ శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని వరంగల్ క్లూబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోకవర్గం శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నగర ప్రముఖులు,వరంగల్ క్లబ్ సభ్యులు స్నేహితులు, బంధువులు పాల్గొని శ్రీనివాస్ కు నివాళులు అర్పించారు.దివంగత శ్రీనివాస్ కుమార్తె అల్లుడు అమూల్య,రాహుల్ అమెరిక నుండి వచ్చారు.రాహుల్ తండ్రి డాక్టర్.సురేష్ కుమార్, విశ్రాంత సూపెరిండేంట్ నిలోఫర్ హాస్పిటల్స్ ,శ్రీనివాస్ బావ డాక్టర్.ఎస్ రమేశ్ కుమార్,అక్క సుకన్య,ఫెడరేషన్ అఫ్ఎల్.పి.జి. జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు, వరంగల్ క్లబ్ సభ్యులు నిమ్మ మోహన్,నాగ కిషన్, గిరిధర్,కుమారస్వామి,కమల్,వైకుంఠం,క్లబ్ సెక్రటరీ రవీందర్ రెడ్డి,పింగిళి రమేష్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మధుసూదన్ ఏ.సి.పి లు కుటుంబ సభ్యులందరు, తొలి అక్షరం ఎడిటర్ డాక్టర్ పస్తం సైదులు,క్లబ్ ఆవరణములో ఘనంగా నివాళులు అర్పించారు.



# తెలంగాణ సాధనలో ఉద్యమకారులే పునాది రాళ్ళు



**తొలి అక్షరం/హసన్ పర్తి, అక్టోబర్ 27:** రాష్ట్రం సాధించిన తరువాత రెండు సార్లు రాష్ట్రాన్ని పాలించిన పాలకులు ఉద్యమకారుల పేరెత్తకుండా. పాలించి ఇప్పుడు ఫాంహౌస్కి పరిమితమయ్యారు. ఉద్యమమే ఊపిరిగా ఫోరం ఏర్పాటు చేసిన ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ 33 జిల్లాలు మొత్తం తిరిగి ఉద్యమకారుల హక్కుల కోసం ఆనాటి మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చినా మరుక్షణమే కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లి తుక్కుగూడ బహిరంగ సభలో తెలంగాణ ఇచ్చినా తల్లి సోనియమ్మ తో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని మాట ఇచ్చారు అట్టి మాటకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీ గెలుపులో ముందు వరుసలో ఉన్నది ఉద్యమ కారులే కాబట్టి ఇచ్చినా మాట ప్రకారం 250 గజాల ఇంటి స్థలం తో పాటు నిర్మాణానికి 5 లక్షలు ప్రతి నెల 25 వేల ఫించన్ బస్ రైల్వే పాస్ హెల్త్ కార్డు గుర్తింపు కార్డు మరియు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టో కమిటీతో చర్చించి సత్వరమే న్యాయం చెయ్యాలి లేని పక్షంలో మరో పోరాటానికి సిద్ధంగా ఉండి రాష్ట్ర సాధనలో ఎలా ఉద్యమాలు చేసామో ఇప్పుడు మా హక్కుల కోసం మరో పోరాటానికి సైనికుల్లా ముందుంటామని వర్ధన్నపేట నియోజకర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చిలువేరు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు బాష బోయిన రవీందర్ యాదవ్ మండల అధ్యక్షులు బుర్ర రవీందర్ గౌడ్ జిల్లా మీడియా అధికార ప్రతినిధి రామంచ మధుకర్ మాజీ కో ఆప్షన్ అక్బర్ ఉద్యమకారులు భిక్షపతి, సంతోష్, రాజు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్



**తొలి అక్షరం/రామడుగు,అక్టోబర్ 27:** రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలవాల విష్ణు భార్య రమ్యకృష్ణ దశ దినకర్మలో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అనంతరం రమ్యకృష్ణ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించిన చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గుడుంబా అక్రమంగా రవాణా చేస్తున్న బైకర్ అరెస్ట్



**తొలి అక్షరం/పరకాల,అక్టోబర్ 27:**శాయంపేట మండలం కొప్పుల గ్రామ శివారులో అక్రమంగా గుడుంబా రవాణా చేసు న్న తండాకు చెందిన సూర్య నాయక్ తండ్రి బెంగ్యా, అనే వ్యక్తిని అరెస్టు చేసి 20 లీటర్ల గుడుంబా తో పాటు బైకు స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ జ్యోతి తెలిపారు. ఈ రూట్ వాచ్‌లో కానిస్టేబుల్స్ విజయ్‌కుమార్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**తొలి అక్షరం/రామడుగు, అక్టోబర్ 27:** రామడుగులోని నర్సింగారావు చెరువు దగ్గరికి వెళ్లేసరికి అక్కడ ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 7,070/- రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ఎస్సై విశేఖర్ వివరించారు.

# ఎంపీ వద్దిరాజు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరు





**తొలి అక్షరం/ఖమ్మం, అక్టోబర్ 27:** వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూనే సమాజ సేవ కూడా చేస్తే బాగుంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం,సదస్సు నగరంలోని గాయత్రి ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో సుమారు కోటి ఇరవై లక్షల వంట గ్యాస్ వినియోగదారులు ఉన్నారని,వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు, ఆపదలో చిక్కుకున్న సందర్భాలలో సాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు.కేవలం సంపాదనపైనే దృష్టి పెట్టకుండా అనుకోని విపత్తులు చోటు చేసుకున్నప్పుడు వెంటనే స్పందించి సహాయక చర్యల్లో పాల్గొనడం వల్ల అత్మ సంతృప్తి కూడా లభిస్తుందన్నారు.డిస్ట్రిబ్యూటర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,సంబంధిత కేంద్ర మంత్రితో రెండు మూడు సందర్భాలలో సమావేశం కూడా ఏర్పాటు చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ప్రతి ఏటా డీలర్ షిప్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవలసిన అవసరం లేకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మేలును మర్చిపోకూడదన్నారు.వంట గ్యాస్ కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోకుండా సురక్షా పైపులను డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందజేయాల్సిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఇందుకు కేవలం 50 లేదా 60కోట్లు రూపాయలు మాత్రమే అవుతాయని,ఇది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద భారం కూడా కాదని సదస్సుకు హాజరైన ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను అసోసియేషన్ అధ్యక్షుడు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు,చరణ్, శ్రీకాంత్ తదితరులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు.సదస్సులో మరికల్ పోత సుధీర్ కుమార్, నాగసాయి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఎంపీ రవిచంద్ర సందర్శించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోస్టర్ను ఆవిష్కరించిన పోకల...



**తొలి అక్షరం/గోదావరిఖని:** గోదావరిఖనిలో స్థానిక అమరవీరుల స్థూపం దగ్గర పట్టుభద్రుల ఎమ్మెల్సీ అవగాహన పోస్టర్ను మరియు ఆన్లైన్ ఆప్ లో రిజిస్టర్ చేసుకొనుటకు ఈ నంబరుకు 8919042064 మిస్డ్ కాల్ ఇవ్వండి సభ్యత్వం చేసుకోండి ప్రతి ఒక్క పట్టుభద్రులు నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాన్ని చేర్జార్చుకోకండి ఇది అత్యుత్తమైనటువంటి విలువ గల ఓటు దీని అందరు కూడా సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ను పేరుపేరునా పోకల నాగయ్య వేడుకున్నారు. స్వతంత్ర అభ్యర్థికి వివిధ యూనియన్ల మద్దతు కూడా లభిస్తుందని అందరి మద్దతుతో ముందంజలో ఉంటానని, జిల్లా స్థాయిలో నిరుద్యోగ యువతతో ,గ్రాడ్యుయేట్స్ తో సమావేశం నిర్వహిస్తామని నిరుద్యోగ సమస్యలపై ఉపాధ్యాయ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, కేశవరెడ్డి, పావని శ్రీనివాస్,శశి కుమార్, ఐలయ్య, తాయోద్దీన్ బాబా, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ట్రాన్స్ఫరమ్ భయాందోళనలో కాలనీ వాసులు

**తొలి అక్షరం/రామడుగు,అక్టోబర్ 27:** రామడుగు మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ కాలనీలో కొద్ది అడుగుల దూరం లో ఉన్న ట్రాన్స్ఫరం ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతుంది, కానీ దానికి సంబందించిన ప్రమాద హెచ్చరికలు కానీ. ఫెన్సింగ్ ప్రహరీ కానీ అధికారులు వేయలేదు .. అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్లి మొరపెట్టుకున్నా చలనం లేదు .స్వతంత్రం వచ్చి 78 సంవస్త్రాలకు పైగా అవుతున్నా దళిత కాలనీలు పట్ల అధికారుల నిర్లక్ష్యపు వైఖరి మాత్రము మారడము లేదు.అని రామడుగు గ్రామ అంబెడ్కర్ నగర్ కాలనీ వాసులు వారి గోడును వినిపిస్తున్నారు. దీనిపై వెంటనే గుండి సబ్ స్టేషన్ AE స్పందించాలి ప్రజలు కోరుతున్నారు.



# పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కృషి...

**- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం: ఎంఎల్ఏ ..**



**తొలి అక్షరం/పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో 13,14 వార్డులల్లో ఆదివారం రోజున (టీయూఎఫ్ఐడీసీ) ప్యాకేజి నెంబర్ 02 ద్వారా 67,58,000 /- రూపాయల నిధులతో బి.టి రోడ్లు మరియు సి.సి రోడ్లు మరియు సి. సి డ్రైనేజీల నిర్మాణం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి 13,14 వార్డుల్లోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో త్వరలోనే ఆ సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..13 వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులు, ప్యాకేజీ నెం-2 ద్వారా ? 37,58,000 /- రూపాయలతో, సి.సి.రోడ్లు, సి.సి డ్రైయిన్స్ నిర్మాణ 14 వ వార్డులో టీ యూ ఎఫ్ ఐ డి సీ నిధులు,ప్యాకేజీ నెం-2 ద్వారా ? 30.00,000 /- లక్షల రూపాయలతో షమీమ్ కిరాణం నుండి ప్రస్తుతం ఉన్న బి.టి. రోడ్ వరకు బి.టి. రోడ్ నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలోని వార్డుల్లో మౌలిక సదుపాయల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణాలతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు.అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నట్లు రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేయించి ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని పేర్కొన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పనులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రజలకు అభయమిచ్చారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రంలో వడ్డీలు కడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు నడిపిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్ దే అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రజాదరణ ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ నేతలు జన్వాడ ఫాం హౌస్ రేవ్ పార్టీపై ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన బీ ఆర్ ఎస్ నేతలు జైలుకెళ్ళక తప్పదన్నారు. పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మూసి పరివాహక ప్రాంతాన్ని శుద్ధి చేద్దాం

**- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి - తుంగతుర్తి, నకిరేకల్, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మందుల సామేలు, వేముల వీరేశం**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా, అక్టోబర్ 27:** యాదాద్రి భువనగిరి జిల్లా, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అడ్డగూడూర్ మండలం, మానాయకుంట గ్రామంలో నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మూసీ రైతుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని. మూసీ నది మీద ఎంతో మంది ప్రజలు, రైతులు ఆధారపడి ఉన్నారు. కానీ, మూసీ కాలుష్యం వల్ల పండించే పంట అమ్ముకునే పరిస్థితి లేదు. అందుకే ఈ సమస్య పరిష్కారం దిశగా మన ముఖ్యమంత్రి ముందుకు వెళు తున్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితిలో ఉన్న మూసీ నదిని ప్రక్షాళన చేసి పూర్వవైభవాన్ని తెచ్చుకుందాం అని అన్నారు. భావితరాలకు రక్షణగా ఉందాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందన్నారు.

# బయ్యారంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సామూహిక సమావేశం



**తొలి అక్షరం/బయ్యారం,అక్టోబర్ 27** :మహబూబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామచంద్రస్వామి ఫంక్షన్ హాల్ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర,జిల్లా కార్యవర్గ సామూహిక సమావేశం రాష్ట్ర అధ్యక్షులు టి.వి పుల్లం రాజు నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.పుల్లం రాజు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు నియమ నిష్ఠలతో పూజలు చేసి శబరిమల యాత్రకు బయలు దేరిన స్వాములు,భక్తులకు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఎరిమేల నుండి పంబ వెళ్లే మార్గ మధ్యంలో శివంకు దగ్గరలో నారాయణ తోడు ప్రాంతంలో సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన మందిరం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన మండపం వద్ద 18 అడుగుల ఎత్తు గల అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన మండపం వద్ద శబరిమలలో దేవాలయం తెరిచి ఉన్న సమయంలో ప్రతిరోజు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ ప్రతిష్టించిన అయ్యప్ప స్వామి విగ్రహానికి శబరిమలలో సేవలు అందించిన మాజీ మెయిల్ శాంతులు,పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి కర్కా.సిద్దు మాట్లాడుతూ నారాయణ తోడు సంఘటన ప్రాంతాలలో సంస్థ నిర్వహించే అన్నదాన కార్యక్రమాల్లో సేవ చేయుటకు అన్ని జిల్లాల వాలంటరీ కమాండెంట్స్ సభ్యులను ప్రోత్సహించి వాలంటరీ సర్వీస్ చేయుటకు పంపించాల్సిందిగా కోరారు. మూడ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సంస్థ నిర్వహించే అన్నదాన కార్యక్రమాలకు సభ్యులు చేయూతనిచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కేంద్రానికి చెందిన పెద్దినేని వెంకటేశ్వరరావు ను మహబూబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా నియమించారు.ఈ సమావేశానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి దుశెట్టి భాస్కర్, ఉపాధ్యక్షులు ఢిల్లీ ఏడుకొండలు, నల్ల గురవయ్య రాష్ట్ర పి ఆర్ ఓ సాగర్ గౌడ్, వాలంటరీ కమాండెంట్ తల్లాకుల కృష్ణ కార్యవర్గ సభ్యులు బలుసు రాము చౌదరి,సోమా పురుషోత్తం, బెతోజు భాస్కరాచారి, మహబూ బాద్ జిల్లా అధ్యక్షులు గుండగాని ఉప్పలయ్య, కార్యదర్శి బండికట్ల శ్రీనివాసచారి, కోశాధికారి బెల్లంకొండ శ్రీనివాస్ వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

# శాకాహార ర్యాలీ




**తొలి అక్షరం/కమాన్ పూర్, అక్టోబర్ 27:** పెద్దపల్లి జిల్లా లో శాకాహార ర్యాలీ పిరమిడ్ స్పిరిట్యుయల్ సొసైటీ మూవ్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన శాకాహార ర్యాలీ ఈరోజు పెద్దపల్లి లో జరిగిన మెగా శాకాహార ర్యాలీని విజయవంతం చేసిన పిరమిడ్ మాస్టర్స్ పెద్దపెల్లి గోదావరిఖని మంచిర్యాల బెల్లంపల్లి సుల్తానాబాద్ కరీంనగర్ మంచిర్యాల మందమర్రి భూపాలపల్లి వరంగల్ హనుమకొండ జనగామ అలియాబాద్ హుజరాబాద్ హుస్నాబాద్ గుండారం కమాన్ పూర్ జూలపల్లి లింగాపూర్ రామగుండం ఎన్ టి పి సి చెన్నూరు మంతిని 8 ఇంక్లైన్ కాలనీ ధర్మారం చొప్పదండి జగిత్యాల నిజామాబాద్ బోధన్ ఆర్మూర్ మాస్టర్స్ అందరికీ దీనిలో భాగస్వామ్యం అయిన మాస్టర్స్ కి ప్రతి ఒక్క మాస్టర్ కి పేరుపేరునా హృదయపూర్వకంగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను మాస్టర్స్ ధన్యవాదాలు.

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**తొలి అక్షరం/ముత్తారం, అక్టోబర్ 27:** ముత్తారం మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న చల్ల సమ్మయ్యను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈ కార్యక్రమంలో పలువురు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం ఏసీపీ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ...



**తొలి అక్షరం/రామగుండం:** అధికారుల సూచనలా మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిడికే ఏసీపీ నేత్రత్వం లో గోదావరిఖని, సబ్ డివిజన్ లోని ఎస్ఐ లు, సీఐ లు పది మంది సభ్యుల తో కలిసి గోదావరి వంతెన నుండి జిఎం కార్యాలయం మీదుగా గాంధీ చౌక్ నుండి మార్కండేయ కాలనీ నుండి గౌతమినగర్ నుండి జ్యోతి భవన్ ఎన్ టి పి సి, సుమారు 18కిలోమీటర్లు సైకల్ ర్యాలీ నిర్వహించడం జరిగినది.

# 28 నుండి డిగ్రీ ప్రథమ సంవత్సరం 2వ సెమిస్టర్ పరీక్షలు

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, అక్టోబర్ 27:** డిగ్రీ ప్రథమ సంవత్సరం 2వ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 28 నుండి వచ్చే నెల 04 వరకు మధ్యాహ్నం 2:00 నుండి 5:00 గంట వరకు యస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల (అ) కరీంనగర్ జిల్లాలో జరుగుతాయని ప్రాంతీయ సమన్వయ అభ్యాసకుల సహాయ కేంద్రం అధికారి డా,, వంగల శ్రీనివాస్ తెలియజేశారు.

